# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక

సంచిక : 213 | సంపుటి : 1 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం సెప్టెంబర్ 6-9-2024 | వెల : రూ. 5.00



Dr. Nishank Kande
Cosmetic Dental Surgeon
Reg. No.: A7756
9030666189
9666313322
VEDHA'S
Multi Speciality Dental Hospital
Plot No. 11, Bhima Nagar, Z.P. Road, Kharmanghat, Saroornagar Mdl., R.R.Dist. Hyderabad - 500 079.




## సాయుధ బలగాలు యుద్ధానికి సిద్ధంగా ఉండాల్సిందే

### త్రివిధ దళాలకు రాజ్‌నాథ్ సింగ్ ఆదేశం

**లక్నో,** శాంతిని కాపాడాలంటే సాయుధ బలగాలు యుద్ధానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. లక్నోలో ఏర్పాటు చేసిన త్రివిధ దళాల కమాండర్ల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రష్యా-ఉక్రెయిన్, గాజా సంక్షోభాలతోపాటు బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను విశ్లేషించాలన్నారు.

-మిగతా 2 లో



## విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ జివో విడుదల
- ఉపాధ్యాయ దినోత్సవంలో డిప్యూటి సిఎం భట్టి

**5,సెప్టెంబర్ చైతన్యగళం -హైదరాబాద్,**
విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు కూడా తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అలాగే విద్య నేర్పుతున్న గురువులకు ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భట్టి

-మిగతా 2 లో

## భారీ వర్షానికి
# తీవ్ర నష్టం వాటిల్లింది



### వరద బాధితులకు ఉడతా భక్తిగా సహాయం
### బాధితులకు సరకులు పంపిణీ
### వాహనాలకు హరీష్ రావు జెండా

**5,సెప్టెంబర్ చైతన్యగళం -సిద్దిపేట,**
ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, వరద బాధితులకు సిద్దిపేట నుంచి ఉడత భక్తిగా సహాయం చేస్తున్నామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని అందరూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే

-మిగతా 2 లో



## రైల్వే ట్రాక్‌పై చంద్రబాబు
### తృటిలో తప్పిన ప్రమాదం

**విజయవాడ,**
వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెను ముప్ప తప్పింది. విజయవాడ పరిధిలోని మధురానగర్‌లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. వరదను పరిశీలించేందుకు రైలు వంతెన పైకి సీఎం

-మిగతా 2 లో



## కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

### తీర్పును 10కి వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్

-మిగతా 2 లో




## ఎఐతో సరికొత్త భవిష్యత్తును
# ఆవిష్కరిద్దాం

- ప్రపంచగతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు
- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
- కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
- 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**5,సెప్టెంబర్ చైతన్యగళం హైదరాబాద్,**
సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ

-మిగతా 2 లో

నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ

## ఎంబీబీఎస్, బీడీఎస్
# కోర్సుల ప్రవేశాల్లో స్థానికత



**5,సెప్టెంబర్ చైతన్యగళం -హైదరాబాద్,**
రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి స్థానికత వివాదంపై పూర్తిస్థాయి వాదనలను విన్న హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టత ఇచ్చింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిర్ధరణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు వైద్య యూనివర్సిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించింది.మెడికల్ అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ రూల్ '3ఏ'ను చేరుస్తూ ప్రభుత్వం జీవో 33ను జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్

-మిగతా 2 లో



## కెనాల్స్, చెరువుల పునరుద్ధరణ

### తక్షణం టెండర్లు పిలవండి
### అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

**5,సెప్టెంబర్ చైతన్యగళం -మహబూబాబాద్,**
భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల

-మిగతా 2 లో

# ఎఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం

(మొదటి తరువాయి)

సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవీ, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది.. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు.



రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాదించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.

# విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

(మొదటి తరువాయి)

విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేశామని అన్నారు. రాష్ట్రంలో వరదల సమస్యల వల్ల సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. 'ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా మన విద్యావ్యవస్థ లేదు. మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే నైపుణ్య యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం. రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీ పడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులది కీలకపాత్ర. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను మన గురువులు చక్కగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు చక్కగా సహకరించారు. గురువులు ఎంత గొప్ప వాళ్ళైతే సమాజం కూడా అంత గొప్పగా మారుతుందని భట్టి విక్రమార్క అన్నారు. విద్యను, గురువులను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. మరో 6 వేల ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 27, 862 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఇవాల్టి నుండే అమలు చేస్తున్నామని.. జీవో కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని.. అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు , ఎమ్మెల్యేలు కోదండరాం, నర్సిరెడ్డి, రఘోత్తం రెడ్డి , ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన , శృతి ఓజా , ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది

(మొదటి తరువాయి)

వాహనాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్ సిల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ తరహాలో బిజెపి, మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తాము వరద బాధితులకు సహాయం చేయడానికి



ఖమ్మం వెళ్తే తమపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంతో పాటు కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. వరద బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారని, సిఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హరీష్ రావు హెచ్చరించారు. బిఆర్ఎస్ కు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు దాడులకు తెగపడ్డారని ధ్వజమెత్తారు. బాధితులకు అన్నం, నీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎంబీబీఎస్, బీడీఎస్

# కోర్సుల ప్రవేశాల్లో స్థానికత

(మొదటి తరువాయి)

జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ కొనసాగించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.మయూర్‌రెడ్డి, డి.వి.సీతారాంమూర్తి తదితరులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు. ఇతర రాష్ట్రాల వారితోపాటు భారతీయ మూలాలున్న ప్రవాసులు ఇక్కడ 4 ఏళ్లు చదువుకుంటే 85 శాతం స్థానిక కోటా కింద అవకాశం దక్కించుకుంటారన్నారు. దీనివల్ల తెలంగాణలో పుట్టిపెరిగిన వారికి నష్టం వాటిల్లుతుందన్నారు. స్థానిక కోటా ఇక్కడ నివాసం ఉన్నవాళ్లకే అడుగుతున్నామని, చదువుకున్నవారు అన్న దానిపై అడగడం లేదన్నారు. ఉద్యోగులు బదిలీ కావడం వంటి పరిస్థితుల్లోనూ.. అలాగే మెరుగైన విద్య కోసం.. ఇంటర్ మరో రాష్ట్రంలో చదువుకున్న తెలంగాణ విద్యార్థి స్థానికుడు కాదనడం సరికాదన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగుల పిల్లలకు అవకాశం ఇస్తామన్న ప్రభుత్వం.. ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు అవకాశం నిరాకరించడం వివక్ష చూపడమేనన్నారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ఈ జీవో తీసుకువచ్చినట్లు తెలిపారు. నిబంధనలు తీసుకువచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి ఇరుపక్షాల వారు పలు సుప్రీంకోర్టు, హైకోర్టుల తీర్పులను ధర్మాసనం

ముందుంచారు. వాదనలను విన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజే జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం తీర్పును వెలువరించింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం పేర్కొంది. స్థానికత నిర్ధారణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని సచించింది. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని స్పష్టం చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల్లో స్థానికత జీవోకు సంబంధించిన అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. వైద్యారోగ్యశాఖ జారీ చేసిన జీవోను పలువురు విద్యార్థులు సవాల్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్ష రాసే సమయానికి విద్యార్థి వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికుడిగా పరిగణించాలంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పేర్కొంది. సర్కారు జారీ చేసిన ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కి విరుద్ధమని పిటిషన్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆయా పిటిషన్లపై వాదనలు విన్న సీజే ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించి3ంది.

# కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

(మొదటి తరువాయి)

భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేయడంతో.. కేజీవ్రాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఈ ఆగస్ట్‌లో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన ముగ్గురు.. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆప్ పార్టీ కమ్యూనికేషన్ మాజీ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌లు బెయిలుపై విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో గతంలో అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.

# సాయుధ బలగాలు యుద్ధానికి సిద్ధంగా ఉండాల్సిందే

(మొదటి తరువాయి)

తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేసుకోవడంతోపాటు ఊహించని పరిణామాలను దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. భారత్ శాంతి కోరుకునే దేశమని, దీన్ని కాపాడుకోవాలంటే సాయుధ బలగాలు యుద్ధానికి సిద్ధంగా ఉండాలన్నారు. వాస్తవాధీన రేఖ వెంట నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులను ప్రస్తావించిన ఆయన.. శాంతి, స్థిరత్వానికి ఉత్తర సరిహద్దు, పొరుగుదేశాల్లో నెలకొన్న పరిస్థితులు సవాల్ విసురుతున్నాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని సైన్యాధికారులు విస్తృత, లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# కెనాల్స్, చెరువుల పునరుద్ధరణ

(మొదటి తరువాయి)

శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల పక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్

చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై చంద్రబాబు

(మొదటి తరువాయి)

వెళ్లారు. బ్రిడ్జిపై నడిచి బుడమేరు ఉధృతిని చంద్రబాబు పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. చంద్రబాబుకు అతి సమీపంగా రైలు వెళ్లింది. రైలు తగలకుండా సీఎం ఓ పక్కకు నిలబడి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. రైలు వెళ్లిపోయాక అధికారులు, భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. భారీ వర్షాల కారణంగా పొంగిన వరదలు ఇంకా విజయవాడను వీడలేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికీ సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ సహాయక కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్రబాబు ముధరా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇదే సమయంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తోంది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. ట్రైన్ వస్తోందని, అక్కడి నుంచి వెళ్దామని చెప్పారు. మరోవైపు విషయాన్ని గమనించిన చంద్రదండు కార్యకర్తలు.. లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ స్లో అయ్యింది. చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరిగ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపోయింది. దీంతో భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజిద్దాం

**-గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 15 వందల మట్టి ప్రతిమల పంపిణీ చేసిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**

**కడ్తాల్ సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలని గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. గురువారం కడ్తాల మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రం వద్ద ఆర్యవైశ్య సంఘం, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సుమారు 1500 మట్టి గణపతి ప్రతిమలను మొదటగా పూజారి శ్రీధర్



పంతులుకు అందజేసి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటుతో కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. మట్టి గణపతులు పూజించడం ద్వారా పర్యావరణం పదిలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో రసాయన రంగులు ఉపయోగించి తయారు చేసే విగ్రహాలు అందంగా కనిపించిన చెరువుల్లో నిమజ్జనం చేసినప్పుడు ఆ జలాలు కలుషితం అవుతాయని అన్నారు. మట్టి గణపతిని ఇంట్లోనే నిమజ్జనం చేసుకోవచ్చు అని ఆ నీటిని మట్టి మొక్కలకు ఉపయోగించుకునే వీలు ఉంటుందని అన్నారు. గత 9 సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణనాధులను పంపిణీ చేస్తున్న గంప వేంకటేశ్ గుప్తా ను మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ మండల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ జంగయ్య, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవులు, మండల కార్యదర్శి రామకృష్ణ, ట్రెజరర్ వీరేంద్ర, అర్థం శేఖర్, రవి, సత్యనారాయణ, గుడ్డేటి రఘు, సాయి, వంశీ, బొగ్గారపు వీరేశం, శేఖర్, రాజు, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, ఉప సర్పంచ్ లు కడారి రామకృష్ణ, పాండు, వినోద్, పొట్టి శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, ఎండి. ఇర్షాద్, మంగళపల్లి నరసింహ, హెచ్ ఆర్ మహేష్, హనుమాన్ యూత్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తరుణ్, సురేష్, పోతుగళ్ల మహేష్, అంజి నాయక్, శ్రీకాంత్, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణా పాయంగా రోడ్లల పై నీరు

**కత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5 (చైతన్ గళం):** మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షానికి హైదరాబాద్ యావత్ తెలుగు రాష్టాలు అతలా కూతలం అవుతున్న పరిస్థితి పలువురి ప్రాణాలు ఆస్థి నష్టం భారీగా జరిగింది. కత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండగల్ మున్సిపల్, మల్లంపేట్ బాలాజీ లేఔట్ వెళ్లే దారిలో వర్షం వచ్చిన దగ్గరనుండి వారం రోజుల వరకు ఈ గుంత లో నీరు నిలువవుంటది




వాహనాలు పాదచారాలకు ఇబ్బంది గా మారిన వైనం . ముఖ్యం గా చిన్న పిల్లలు బడికి వెళ్లే పిల్లల పరిస్థితి ఏమిటని పలువురు చర్చిచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు కానరావడం లేదు దీని పై మున్సిపల్ అధికారులు వేంటనే స్పందించి చెర్యలు తీసుకోవాలని మల్లంపేట్ వాసులు కోరుతున్నారు.

**బాచిపల్లి**

గండిమైసమ్మ నుండి మియాపూర్ వెళ్లే రహదారి లో బాచుపల్లి గ్రామం వద్ద డ్రైనేజ్ కోసం తోవడం తో భారీగా రోడ్డు పై నీరునిలువడం తో భారీగా రాక పోకలు అంతరాయం కలిగింది. ముఖ్యంగా ద్వేచక్ర వాహనదారులు ఎక్కడ గుంతలు ఉన్నాయో అని భయం భయం గా దాటుతున్నారు. దీనిపై డ్రైనేజ్ గుత్తేదారు తక్షణమే చెర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విజ్ఞానాన్ని పంచేవారే గురువులు

**-కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్**

**ఆమనగల్లు సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** అజ్ఞానం అనే చీకటిని తొలగించి విజ్ఞానం అనే వెలుగును ప్రసాదించే మార్గదర్శకులే గురువులని కసిరెడ్డి నారాయణ



రెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని పెద్దలన్నారని పేర్కొన్నారు. అమ్మానాన్నల తర్వాత గురువు స్థానం చాలాగొప్పదన్నారు. దేశంలో పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి జీవితం ఆరదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న. టీచర్లు సంతోషి. నుషరత్ బేగం. సరోజ. జైనబీ . నాయకులు. జయందర్. గణేష్. నరేష్. తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిగా అంతటి అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక

**రంగారెడ్డి సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు గురువారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అంతటి అజయ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంతటి అజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంతటి అజయ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో



అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్ , మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు..

# అక్షరాలతో పాటు ఆనందాన్ని పంచాలి

**-ప్రతి ఉపాధ్యాయుడు నూతన బోధన పద్ధలతో బోధించాలి**

**- ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు**

**చైత్యగళం న్యూస్ వనపర్తి**

వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి సెప్టెంబర్ ఫిఫ్త్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినము సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జీవిత విశేషాలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతకాలప ఉపాధ్యాయులు లాగా చదువు చెప్పే రోజులు పోయాయని నేడు కాలానుగుణంగా బోధనా పద్ధతిలో చాలా మార్పులు వచ్చాయని విద్యార్థులకు అక్షరాలు





నేర్పడంతో పాటు ఆనందాన్ని పంచాలని ఆటపాటలతో చదువు చెప్పాలని, పాఠ్య పుస్తకాల్లోని జ్ఞానాన్ని మాత్రమే కాకుండా సమాజంలోని మంచి చెడులను విశ్లేషించి సమాజ హితమైనటువంటి భావాలను విద్యార్థుల్లో పెంపొందించాలనిఆయన అన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే, ఉపాధ్యాయులు అనేవారు తన జీవితాన్ని నిరంతర విద్యార్థిగా కొనసాగించాలని ఆయన అన్నారు. దేశంమొత్తంలో ఒకే రకమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులు రాజకీయ వ్యవస్థలను మార్చాలి కానీ, రాజకీయ నాయకులలా ప్రవర్తించకూడదని, పరోక్షంగా రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని, ప్రైవేటు, ప్రభుత్వా వ్యత్యాసం లేకుండా విద్యా బోధన జరగాలని ప్రైవేటు ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటుగా ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అవార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## తప్పుడు మెసేజ్ లు పెడుతే ఎంతటి వారినైనా వదలి పెట్టం

**-వ్యక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతే ఎంతటికైనా సిద్ధమే**

**-వనపర్తి ప్రెస్ అధ్యక్షులు అంబటి..**

**వనపర్తి సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** తన ఉనికి కాపాడుకోవడానికి తప్పుడు మెసేజ్ లు పెడుతే ఎంతటి వారినైనా వదలి పెట్టమని వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు అంబటి



స్వామి హెచ్చరించారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా మాకు ఎవరు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరినైనా వ్యక్తిగత మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతే మన్నించేదే లేదన్నారు. జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో అవకతవకలు తరిగిన విషయం అందరికి విదితమే నన్నారు. నోరును అదుపులో పెట్టు కొని మాట్లాడుతే గౌరవం ఉంటందని ఆయన చెప్పారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తగిన మూల్యం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ద్యారపోగు రవి ప్రసాద్, కాటేపాగ ఉస్సేన్, సీనియర్ జర్నలిస్టు దశరథం, ఉపాధ్యక్షులు అంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సిరిగిరి శివ తదితరులు పాల్గొన్నారు.



సర్వేపల్లి రాధాకృష్ణ వేషధారణలో విడియాల సాయి నిహాస్ ఆమనగల్



హైద్రాబాద్ రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు కమిషన్ సభ్యులు

**ఖమ్మం లోని వరద బాధితుల కోసం**

**ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బట్టలు.**

**5(చైతన్య గళం):ఖమ్మం ప్రతినిధి** ఖమ్మంలో వరద బాధితులకు అందించడానికి ఖమ్మంలోని కొత్త మున్సిపాలిటీలో ఆధ్వర్యంలోవరద బాధితులకు పంచడానికి బట్టలు ప్యాకింగ్ చేపిస్తున్న అధికారులు.



## మృతుల కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 40,000/ఆర్థిక సాయం

**కడ్తాల్ సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున 8 కుటుంబాలకు 40,000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ముందుగా కడ్తాల్ గ్రామపంచాయతీకి చెందిన సిద్ది జంగయ్య మంకీ రాములు సుధ జంగమ్మ బాల చారి గొంగల వెంకటమ్మ బాలమణి గాన్గుమర్ల తండా



గ్రామపంచాయతీ పరిధిలో కానుగు భావితండకు చెందిన నేనావత్ అనిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి 5000 రూపాయలు అందించగా, ఎక్కువైపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టం పల్లి గ్రామానికి చెందిన ఏదుల నారయ్య కుటుంబానికి 5000 రూపాయలు . ఆర్థిక సాయం అందించారు. . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ పాండు డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు నరసింహ లక్ష్మణాచారి మల్లయ్య శ్రీను కృష్ణ శ్రీకాంత్ శ్రీను పాండు మల్లేష్ సురేష్ మహేష్ అంజి రాజు చందర్ కృష్ణయ్య నరసింహ గౌడ్ రాజు జె డి ఎన్ వ్యవస్థాపకులు రమేష్ రాఘవచారి కృష్ణ లక్ష్మణ్ రూప్సింగ్ వినోద్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి మహిళకు అండగా బిజెపి మహిళా మోర్చా

-వనపర్తి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా




**వనపర్తి సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** ఆసిఫాబాద్‌లో ఆదివాసీ మహిళపై హత్యాచారానికి ఒడిగట్టిన రాక్షసుడు మఖ్దూమ్‌ను వెంటనే ఉరి తీయాలని వనపర్తి జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా డిమాండ్ చేశారు.హత్యాచార ఘటనను నిరసిస్తూ గురువారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అశ్విని రాధా మాట్లాడుతూ బాధితురాలి వైపు నిలబడాల్సిన ప్రభుత్వం ఈ దారుణ ఘటనను దారి మళ్ళించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.గిరిజన ఆడబిడ్డలకు అండగా బీజేపీ మహిళా మోర్చా ఉందని, బాధితురాలికి న్యాయం జరిగే దాకా తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన, జిల్లా ఉపాధ్యక్షురాలు అర్చన, జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి సరోజ, పట్టణ అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువా,బొకేలతో సన్మానం





**(చైతన్య గళం): /హన్మకొండ ప్రతినిధి** గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ లో గల హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు, ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాస నాయుడు,ప్రొఫెసర్ జి.రామేశ్వరం లను అ విభాగానికి చెందిన పరిశోధకులు ఘనంగా శాలువా, బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల ప్రేమ్ సుందర్, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పాలమాకుల కొమరయ్య,కలకోట్ల సుమన్, కూమార్,శ్యాం,శ్రీశైలం, పాషా లతో పాటు తదితరులు శాలువా బొకేలతో సన్మానించారు.

## నారాయణ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**(చైతన్య గళం) /హన్మకొండ ప్రతినిధి** నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట హనుమకొండ నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిజీ ఎం రిజ్వానా మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, భారత తొలి ఉప రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం రిజ్వానా, ప్రిన్సిపల్ వంగల అలేఖ్య, కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ,హారిక, శిరీష,అకాడమీ డీన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్స్ షాహిని, కరుణశ్రీ,ఏవో నాగరాజు,పిఈటి చిర్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మోతే నగర్ ప్రజలకు మినరల్ వాటర్ పంపిణి....

**(చైతన్య గళం): ప్రతినిధి** /ఖమ్మం ఖమ్మం మున్నేరు వరదల కారణంగా ముంపునకు గురై వరదలో సర్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మోతీ నగర్ 35వ డివిజన్ ప్రజలకు దీవెన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిని గద్దల సిరి ఐదువేల లీటర్ల మినరల్ వాటర్ ను మోతే నగర్ ప్రజలకు పంపిణీ చేశారు. ముప్పునకు గురై నష్టపోయిన వారిని మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పాల్గొంటూ కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలని ఆలోచన రావడం పట్ల ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లోనే కాకుండా ఆపదలో ఉన్న వారికి సాయం చేసే గుణం ఉండడం అభినందనీయమని జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి అన్నారు. టేబుల్ టెన్నిస్ జిల్లా సెక్రెటరీ మరియు కోచ్ వి వి సాంబమూర్తి మాట్లాడుతూ మా శిక్షణలో క్రీడతోపాటు కష్టాల్లో ఉన్నవారికి సేవ చేసే గుణాన్ని కూడా అలవరుస్తున్నామని, మోతేనగర్ ప్రజలకు మంచినీటిని సరఫరా చేసిన సిరిని అభినందించారు.

# కేఎల్ఐ డీ-82 కాల్వకు గండి కి వెంటనే మరమ్మత్తులు చేయాలి

– బిఆర్ఎస్ శ్రేణులు



**వెల్దండ సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** వెల్దండ మండలం లక్ష్మాపురం దగ్గరలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-82 ప్రధాన కాల్వకు మంగళవారం రాత్రి గండి పడింది. వెల్దండ మండల బిఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు గండిని పరిశీలించాయి గండిపడి 24 గంటల అవుతున్న అధికారులు స్పందించడం లేదని కనీసం తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేయడం లేదని ఒకవేళ మళ్లీ వర్షాలు పడితే నీరు వృధా అవుతుందని పంటచెలలో ఇప్పటికే ఇసుక మేటలు వేశాయని ఇంకా రైతులు నష్టపోవాల్సి వస్తుందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని మరమ్మత్తులు చేయాలని అధికారులను కోరారు ఈ కాలువ నాగిల్ల వరకు రైతులకు సాగునీరు అందిస్తుందని వేల ఎకరాలలో రైతులు నాట్లు వేశారని మరమ్మత్తులు చేయని యెడల నాగిల్ల గ్రామం వరకు కాలువ చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులతో మండల కేంద్రంలో నిరసన దీక్ష రాస్తారోకో నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలే అశోక్ కొండల్ యాదవ్ పిల్లి శీను ముదిరాజ్ మందిరం మల్లేష్ ముదిరాజ్ వరుణ్ కుమార్ కిష్టయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

-వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

-రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి సెప్టెంబర్ 5 (చైతన్య గళం):** సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుందని అలాంటి విద్యను బోధించే ఉపాద్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు. డా. సర్వేపల్లి రాధా కృష్ణ జన్మ దినం అయిన సెప్టెంబర్ 5 గురువారం రోజు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధ కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హెూదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనకు తాను సంస్కరించుకొని సమాజ పురోభివృద్ధికి పాటు పడే విధంగా ఉత్తమ వ్యక్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటున్నారని అందులో కేవలం 22 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యాదిస్తున్నారని మిగిలిన వారంతా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేసి అరకొర చదువులు చెబుతుంటే .. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తనకు వచ్చే 10 కోట్ల బడ్జెట్ తో పాటు సి.ఎస్.ఆర్ ఫండ్ సైతం విద్య, వైద్యానికే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని చేస్తున్నాం కాబట్టి ఉపాద్యాయులు నిబద్ధత పని చేసి నాన్యమైన విద్యను బోధించాలనీ కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులకు ప్రేరణ కల్పించాల్సిందిగా సూచించారు. మధ్యతరగతి కుటుంబంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాలయాల్లో పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాద్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాద్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్ళాలని తద్వారా తమ మనస్సుకు విశ్రాంతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్ లో అయిన ఆయన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. ఉపాద్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణనీ స్ఫూర్తిగా తీసుకోవాలని తమవృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలు తమ ఉపాధ్యాయులను అనుకరిస్తారని అందువల్ల ఉపాద్యాయులు ఉత్తములుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాను విద్యలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల నుండి సమాజం ఎంతో ఆశిస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. తమ గురుతర బాధ్యతలను విస్మరించకుండా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని విద్యార్థులకు పాఠాలు భట్టి పట్టేవిధంగా కాకుండా అర్థం అయ్యే విధంగా బోధించాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉపాద్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారని ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యులదేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైన 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమోటోలతో సన్మానం చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మోటివేటర్ భాస్కర్ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.